ఎస్సారెస్పీ కాల్వలోకి వ్యర్థాలు

- పంట పొలాల్లోకి కలుషిత నీరు
- వెదజల్లుతున్న దుర్వాసన.. పట్టించుకోని జీపీ
- శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ నిర్మించాలంటున్న స్థానికులు



పెద్దపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డు మార్గంలో మూసుకు పోయిన డ్రైనేజీ

ధర్మారంలో ఎస్సారెస్పీ డీ-83 కాల్వ వద్ద మూసుకు పోయిన డ్రైనేజీ

ధర్మారం,ఫిబ్రవరి18: ధర్మారంలోని వడ్డెర కాలనీ సమీపంలో డ్రైనేజీ మూసుకు పోవడంతో వ్యర్థాలు, మురుగు నీరు చేరి ఎస్సారెస్పీ కాల్వ నీరు కలుషితమవుతున్నది. పొలాల్లోకి కలుషిత నీరు చేరడంతో దుర్వాసనతో స్థానికులు సతమతమవుతున్నారు. స్థానిక గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవటం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ ప్రాంతంలో ఇండ్ల నుంచి మురుగు నీరు వెళ్లేందుకు కొన్నేళ్ల క్రితం పెద్దపల్లి వెళ్లే ఆర్‌అండ్‌ఈ ఎస్సారెస్పీ డీ-83 కాల్వ మీదుగా డ్రైనేజీని నిర్మించారు. ఆ కాలనీ నుంచి కేవలం కాల్వ వంతెన వరకు మాత్రమే డ్రైనేజీ నిర్మించారు. దీంతో అప్పటి వరకు ఆ రోడ్డు మార్గంలో ఒకటి రెండు ఇండ్లు మాత్రమే దూరదూరంగా ఉండడంతో తాత్కాలికంగా కచ్చ డ్రైనేజి (మట్టి కాల్వ) తవ్వారు. ఆ తర్వాత డ్రైనేజిని నిర్మించకుండా వదిలి వేశారు.దీంతో ఎస్సారెస్పీ కాల్వ మీదుగా డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేది. ఇటీవల ఆ రోడ్డు మార్గంలో భూములు విక్రయాలు పెరగడంతో ఇండ్ల నిర్మాణం కోసం బోర్లు వేసుకుంటున్నారు. దీంతో వేసిన బోర్లలో నీరు కలుషితం అవుతుందని గుర్తించి అప్రమత్తమయ్యారు. కచ్చా డ్రైన్ కారణంగా నీరు సక్రమంగా బయటకు వెళ్లక నిలిచి ఉండడంతో దుర్వాసన వస్తున్నదని, కాల్వ వెళ్లే డ్రైనేజీని మూసి వాల్‌కు రంధ్రం చేశారు.

ఎస్సారెస్పీ కాల్వలోకి డ్రైనేజీ నీరు

కాల్వపై ఉన్న డ్రైనేజీ వాల్‌కు రంధ్రం చేయడంతో మురగు నీరంతా ఎస్సారెస్పీ డీ-83 బ్రాంచ్ కాల్వ నీటిలోకి చేరడంతో సాగు నీరు కలుషితమవుతున్నది. మురికి నీరు పంట పొలాల్లోకి చేరి దుర్వాసన వస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాల్వ నీరు వచ్చినప్పుడు అందులో డ్రైనేజీ నీరు కలిసి పొలాల్లోకి వెళ్తున్నదని రైతులు తెలిపారు. డ్రేనేజి నీటి దుర్వాసనతో బాటసారులు ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తున్నది. మురుగునీటితో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీని పునరుద్ధరించాలని కోరుతున్నారు. ఎస్సారెస్పీ కాల్వ నుంచి గ్రామ శివారు వరకు కచ్చా (మట్టి) కాల్వ తవ్వి నీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రామగుండం బల్దియాలో స్పెషల్ డ్రైవ్

- ఆస్తి పన్ను బకాయిల వసూళ్ల లక్ష్యం నెరవేరేనా..?

అవగాహన కల్పిస్తున్న అధికారులు

కోల్‌సిటీ, ఫిబ్రవరి 18: ఆర్థిక సంవత్సరం ముగింపునకు సమయం దగ్గర పడుతుండడంతో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో వంద శాతం ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యం చేరడానికి అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. బకాయిల వసూళ్లకు నగర పాలక ప్రత్యేక అధికారి కోయ శ్రీహర్ష, కమిషనర్ జే అరుణ శ్రీ ఆదేశాల మేరకు కార్పొరేషన్ రెవెన్యూ విభాగం స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. ప్రభుత్వ ఆస్తుల పన్ను వసూళ్లు దాదాపు పూర్తి కావస్తున్నా, ప్రైవేట్ ఆస్తుల ఇంటి పన్నులు వసూలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వంద శాతం పన్ను వసూళ్లు లక్ష్యంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శానిటేషన్ వాహనాలకు మైక్‌లు బిగించి వాడవాడలా చాటింపు వేయిస్తున్నారు. ఇప్పటికే పలువురు బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేశారు. టాప్ టెన్ బకాయిదారులకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేశారు. ఏళ్ల తరబడి మొండిగా ఉన్న బకాయిలు కొంతమేరకు వసూళ్లు కాగా మరి కొందరు చెల్లించేందుకు సిద్ధమయ్యారు. పన్ను వసూళ్ల పురోగతిని కమిషనర్ నిత్యం సమీక్షిస్తున్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వార్డు అధికారులు, సహాయక సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. బకాయిదారుల జాబితాలో ముందు వరుసలో ఉన్న వారి ఇళ్లకు స్వయంగా వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. వార్డు అధికారులకు రోజువారీ లక్ష్యం విధించారు. డిజిటల్ ప్లాట్ ఫామ్‌లో ఆస్తి పన్ను చెల్లించే సౌలభ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఆస్తి పన్ను వసూళ్లకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న హ్యాండ్ హెల్డ్ యంత్రాలకు తోడుగా మరో 15 ఆధునిక యంత్రాలను కొత్తగా తెప్పిస్తున్నారు. బిల్ కలెక్టర్ వద్ద, ప్రభుత్వ మీ సేవా కేంద్రాల్లో , డిజిటల్ పద్ధతిలో, నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్‌లో పన్ను మొత్తం చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ అరుణ శ్రీ విజ్ఞప్తి చేస్తున్నారు.

పలు గ్రామాల్లో కలెక్టర్ పర్యటన

ఓదెల, ఫిబ్రవరి 18: మండలంలోని పలు గ్రామాల్లో కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం విస్తృతంగా పర్యటించారు. కొలనూర్, ఓదెల పీహెచ్‌సీలు, కొలనూర్, నాంపాసానిపల్లి, ఓదెల, పొత్కపల్లి గ్రామాల్లోని పాఠశాలలు, కేజీబీవీ, నాంపాసానిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాలు, పొత్కపల్లిలోని సహకార సంఘం గోదాములను తనిఖీ చేశారు. పీహెచ్‌సీల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలు, వైద్య సిబ్బందితో మాట్లాడారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు తమ విధులను అంకితభావంతో నిర్వర్తించాలన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష చేశారు. తహసీల్దార్ సునీత, డీటీ బాలసాని శ్రీనివాస్‌గౌడ్‌తో రెవెన్యూ సమస్యలపై చర్చించారు. రైతులు, ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చూడాలని కోరారు. ఉద్యోగులు సమయపాలనతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఓదెల ఐకేసీలో మరుగుదొడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని ఏపీఎం లతామంగేశ్వరి కలెక్టర్‌కు విన్నవించారు. ఓదెల హైస్కూల్ ఎస్ఎంసీ మాజీ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు తాను పాఠశాలలో చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్‌లో ఉన్న బిల్లు ఇప్పించాలని విన్నవించారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను సవరించాలి

ధర్మారం,ఫిబ్రవరి18:ఈ నెల 1న కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ప్రవేశపెట్టి ఆమోదించిన కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎరవల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. సీఐటీయూ ముద్రించిన కరపత్రాలను ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డులో కార్మిక నాయకులతో కలిసి మంగళవారం ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో సీఐటీయై జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్,మండల అధ్యక్షుడు ఆకుల రాజయ్య,నాయకులు మేడవేని రాయలింగు,వడ్కాపురం శ్రీనివాస్, రాజు, కుమార్, రాజు, మల్లమ్మ, విజయ, అరుణ, నర్సమ్మ, నర్సయ్య పాల్గొన్నారు.

సెల్ టవర్ ఏర్పాటు నిలిపివేయాలని వినతి

జీపీ కార్యదర్శికి వినతిపత్ర ఇస్తున్న గ్రామస్తులు

ముత్తారం, ఫిబ్రవరి 18: గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటును నిలిపివేయాలని అడవి శ్రీరాంపూర్ గ్రామస్తులు మంగళవారం ఆందోళనకు దిగారు. ఇండ్ల మధ్య సెల్ టవర్ ఏర్పాటుతో తమకు భవిష్యత్‌లో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమ అభిప్రాయాలు తెలుసుకోకుండా టవర్ ఏర్పాటుకు అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. గ్రామంలో ఖాళీ స్థలం ఉన్నా జనావాసాల మధ్య ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పంచాయ తీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. తాము వ్యతిరేకిస్తున్నా స్థలం యాజమాని గేట్లకు తాళం వేసి లోపల పనులు చేయిస్తున్నాడని, టవర్ ఏర్పాటు చేస్తే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

హామీలు నెరవేర్చాలని పోస్టు కార్డు ఉద్యమం

సీఎం రేవంత్ రెడ్డికి ఉత్తరాలు పోస్ట్ చేస్తున్న ఫోరం నాయకులు

రామగిరి, ఫిబ్రవరి 18: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సెంటినరీకాలనీలో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉత్తరాలు పంపారు. కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, కార్యదర్శి కళాధర్ రెడ్డి, కన్వీనర్ బత్తుల శంకర్, సుధాకర్, మండల అధ్యక్షురాలు నూనె మల్లేశ్వరి, కొలిపాక రాజ్యలక్ష్మి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు మద్దతు

గోదావరిఖని, ఫిబ్రవరి 18: రామగుండం రీజియన్ పరిధిలోని ఓపెన్‌కాస్ట్‌లో ఉన్న ఓబీ కాంట్రాక్ట్ కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మద్దతు ప్రకటిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర తిరుపతి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన హైపవర్ కమిటీ వేతనాల హామిని నెవెర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్,అధికారులు

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

పెద్దపల్లి, ఫిబ్రవరి 18: జిల్లాలో ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు సకాలంలో పూర్తి చేస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా లేకుండా చూడాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి సూచించారు. తాగు నీటి సరఫరా, యాసంగి పంటకు సాగు నీరు, డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలుపై ముఖ్య కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. లక్ష్యాల అమలుపై దిశానిర్దేశం చేశారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు అరుణ శ్రీ, దాసరి వేణు, జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, ఎన్నికలు ముగిసిన తర్వాత రేషన్ కార్డులు జారీ చేయాలని సీఎస్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సంక్షమం, అభివృద్ధి కోసం ప్రణాళికబద్ధంగా పని చేస్తామని చెప్పారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు కొమిరె వాసి

డాక్టర్ మల్లారెడ్డి

ఓదెల, ఫిబ్రవరి 18: పారిస్‌లోని యునెస్కో ప్రధాన కార్యాలయంలో ఈ నెల 24 నుంచి 26వరకు జరిగే అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడానికి కొమిరె గ్రామానికి చెందిన డాక్టర్ కొత్తి రెడ్డి మల్లారెడ్డి ఆహ్వానం అందుకున్నారు. 'భాషా సాంకేతికతల ద్వారా మానవతావాదాన్ని అభివృద్ధి చేయడం' ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. వికసిత్ భారత్ 2047 దార్శనిక సాధనలో దేశీయ భాషల డిజిటల్ చేరికకు సాంకేతికత ద్వారా భాషా వైవిధ్యాలను పరిష్కరించేందుకు ఏకీకృత బాషా ఇంటర్‌ఫేస్ రూపకల్పన అవశ్యకత గురించి ఈ సదస్సులో డాక్టర్ మల్లారెడ్డి పత్రసమర్పణ చేయనున్నారు. ఈ సదస్సులో యునెస్కో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో సహా 400మంది ప్రతినిధులు పాల్గొననున్నట్లు తెలిపారు.అంతర్జాతీయ సదస్సుకు కొమిరె వాసికి ఆహ్వానం అందడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం ఎస్ఐ లావణ్య, సభ్యురాలు స్నేహలత

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 17: ఆన్‌లైన్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని షీటీం ఇన్‌చార్జి ఎస్ఐ లావణ్య, సభ్యురాలు స్నేహలత సూచించారు. రాఘవాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మహిళల రక్షణ తదితర అంశాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహిళల రక్షణ కోసం షీటీం బృందాలు ప్రధాన చౌరస్తాలు, బస్టాండ్లు, జనసమీకరణ ప్రాంతాలు, కళాశాలల వద్ద నిరంతరం నిఘా ఉంటుందన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా నేరుగా 6303923700కు కాల్ చేసి చెప్పాలన్నారు. లోన్ యాప్స్, గిఫ్ట్స్ పేరిట ఎవరైనా మీ నంబర్లను సంప్రదిస్తే స్పందించవద్దన్నారు. వాటి జోలికి వెళ్లొద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసానికి గురైతే సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్1930 కి సమాచారం ఇవ్వాలన్నారు. మహిళల రక్షణకు రక్షణకు సంబంధించిన విషయంలో బెదిరింపులకు గురైతే భయపడకుండా నేరుగా 100కు డయల్‌చేసి చెప్పాలన్నారు. కార్యక్రమంలో షీటీం సభ్యులుమౌనిక, సురేశ్, పాఠశాల హెచ్ఎం హన్మంతు, పీఈటీ సీహెచ్ శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి ఉత్తరాలు పంపిన ఫోరం నాయకులు

రామగిరి, ఫిబ్రవరి 18: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సెంటినరీకాలనీలో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉత్తరాలు పంపారు. కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, కార్యదర్శి కళాధర్ రెడ్డి, కన్వీనర్ బత్తుల శంకర్, సుధాకర్, మండల అధ్యక్షురాలు నూనె మల్లేశ్వరి, కొలిపాక రాజ్యలక్ష్మి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ Malyala Shankar, S/o. Rajaiah, (old Name), H.No. 2-6-11/ఖ/1 Sanjeevaiahnagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name was Changed to MALYALA SUNEETH S/o. Rajaiah (New Name)
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

'వికసిత్' లక్ష్యాల చేరువకు మైనింగ్ కీలకం

సింగరేణి సీఎండీ బలరాం నాయక్

బహుమతి అందజేస్తున్న సీఎండీ

గోదావరిఖని, ఫిబ్రవరి 18: 2047 నాటికి దేశాన్ని అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని సింగరేణి సీఎండీ బలరాం నాయక్ పేర్కొన్నారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో 'ఖనిజ అన్వేషణ, ఆత్మనిర్భర్ వికసిత్ భారత్ ముందడుగు అంశంపై హైదరాబాద్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి సదస్సులో మంగళవారం సీఎండీ మాట్లాడారు. క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై సింగరేణి ఆధ్వర్యంలో అధ్యయనానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్రం మైనింగ్ రంగంపై దృష్టి సారించిందని, ఇప్పటి వరకు ప్రభుత్వరంగ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు, ఇనుము, తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతుందన్నారు. రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ ఎన్ఎండీసీ డైరెక్టర్(కమర్షియల్) వీ సురేశ్, టెక్నికల్ డైరెక్టర్, ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ చైర్మన్ వినయ్‌కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బీ విశ్వనాథ్, ఏకే శుక్లా, విశ్రాంతి డైరెక్టర్ సత్పతి, ఎన్ఎల్‌సీ విశ్రాంతి సీఎండీ సురేంద్ర మోహన్, సింగరేణి జీఎం(కోఆర్డినేషన్) ఎస్జీ,ఎం సుభాని, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు ఉన్నారు.

సింగరేణి సేవాసమితికి ద్వితీయ బహుమతి

హైదారాబాద్ నాంపెల్లిలో జరిగిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన(నుమాయిష్)లో సింగరేణి సేవాసమితి ఏర్పాటు చేసిన మహిళా శక్తి మార్కెట్.. స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్‌కు ద్వితీయ బహుమతి లభించింది. మొత్తం 2,200కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేయగా ప్రభుత్వ విభాగంలో సింగరేణి సేవాసమితి స్టాల్‌కు ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు బహుమతి అందజేశారు. ఇక్కడ సింగరేణి సీఎండీ బలరాం నాయక్, ఈడీ(మార్కెటింగ్), జీఎం కోర్డినేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ బహుమతిని అందజేశారు. దీంతో ఉప్పల్ శిల్పారామంలో సేవాసమితి నుంచి స్టాల్ ఏర్పాటుతో ఉత్పత్తులను విక్రయించే అవకాశం లభించిందన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ ఉవతీ, యువకులకు కూడా సంస్థ తరపున వృత్తి శిక్షణ కొనసాగిస్తామని హెచ్ఆర్ యాజమాన్యం పేర్కొంది.

మహాధర్నా వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న మహిళా కార్మికులు

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

జ్యోతినగర్, ఫిబ్రవరి 18: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న హైదరాబాద్‌లో చేపట్టనున్న చలో మహాధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్టీపీసీలో మహాధర్నా వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కల్పించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేర్కొన్న 420 హామీల అమలు కోసం చేపడుతున్న ఈ మహాధర్నాలో ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళనను జయప్రదం చేయాలని కోరారు. ఇక్కడ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూసీ నాయకులు పీ స్వామి, ఆర్ రాయమల్లు, ఓదెమ్మ, కనకమ్మ, కరే పద్మ, రజిత, రామలక్ష్మి, లత, ప్రమీల, శ్రీజ, తదితరులు ఉన్నారు.

రేపు సీఈఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 18: మాతా రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో గురువారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్జీ-2 డీజీఎం అనిల్‌కుమార్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్న శిబిరంలో ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు.

ఆర్జీ-2 జీఎంను కలిసిన ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 18: ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ మంగళవారం ఆర్జీ-2 జీఎం వెంకటయ్యతో సమావేశమయ్యారు. స్థానిక సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సీబీఎస్ఈ విద్యకు సంబంధించి పనుల పురోగతి, పాఠశాల భవనం పనులపై చర్చించారు. పాఠశాల భవనం పనులు, సీబీఎస్ఈ అనుమతులు త్వరితగతిన పూర్తి చేయాలని జీఎం తెలిపారు. ఈ సందర్భంగా జీఎంను ఆయన శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్, డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్ ఉన్నారు.

సెక్టార్-3 పాఠశాల తనిఖీ

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 18: స్థానిక సింగరేణి సెక్టార్-3 పాఠశాలను ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, అల్పాహారం, వాటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. వంద శాతం ఫలితాలు సాధించే దిశగా విద్యా ప్రమాణాలను పెంపొందించాలని కరస్పాండెంట్ అనిల్‌కుమార్‌కు సూచించారు. సమావేశంలో హెచ్ఎం సుందర్ రావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిథిలమైన నాలాలను పునర్నిర్మించాలి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 18: మురుగునీరు నిలవకుండా శిథిలావస్థలో ఉన్న నాలాలను పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం కమిషనర్ జే అరుణ శ్రీ ఆదేశించారు. మంగళవారం నగరంలోని 10, 38, 39 డివిజన్లలో పర్యటించి ఉపరితల కాలువలను పరిశీలించారు. జడీకే-2ఏ ఇంక్లైన్ మోరీ వద్ద శిథిలమైన నాలా కారణంగా మురుగునీరు నిలిచిన నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల ముంపునకు గురి గాకుండా వరద నీటి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. 39వ డివిజన్‌లోని ఎన్టీపీసీ డంప్ యార్డును పరిశీలించారు. చెత్త కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెత్తను తగలబెట్టరాదన్నారు. డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఎస్ఈ శివానంద్, డీఈఈ జమీల్ ఉన్నారు.

మహిళా ఉద్యోగులకు రెస్క్యూ శిక్షణ ప్రారంభం

శిక్షణకు హాజరైన హెచ్‌జీఎల్ ఉద్యోగులు

యైటిక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 18: రాజస్థాన్‌లోని హిందుస్తాన్ జింక్ లిమిటెడ్ కంపెనీ నుంచి వచ్చిన ఉద్యోగులకు రామగుండం సింగరేణి రెస్క్యూ స్టేషన్‌లో పదిహేను రోజుల పాటు శిక్షణ ఇస్తుననట్ల రెస్క్యూ జీఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 14 మంది సభ్యులు పాల్గొనే ఈ శిక్షణలో ఏడుగురు మహిళలు కూడా ఉన్నట్లు తెలిపారు. సింగరేణి రెస్క్యూ విభాగంలో మొట్ట మొదటిసారిగా ఇతర కంపెనీలకు చెందిన మహిళల జట్టుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెస్క్యూ జీఎం శ్రీనివాస్‌రెడ్డి, సూపరింటెండెంట్ మాధవరావు, ఇన్‌స్ట్రక్టర్ భాస్కర్ రెడ్డి, ఏఎన్ మూర్తి, బీ గ్రేడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలు...ఆత్మరక్షణ విద్య